REGD. NO. H 18

విడిప్రతి 0-30 పై.

26-7-68 శుక్రవారం

ఫోన్ : 336. స్థాపితం : 1958.
**వొమ్మిన సుబ్రహ్మణ్యం**
అండ్ సన్సు,
**సంతపేట — నెల్లూరు**
డీలర్లు: జరీ, హార్డువేరు, రంగులు, అన్నిరకముల టూల్సు, శానిటరీవేరు, కూకములు, కొలతలు. మేము అన్ని గవర్నమెంటు డిపార్టుమెంట్లకు కావలసిన సరుకులు వెంటనే సప్లయి చేయగలము. "AVERY" ప్లాటుఫారం కాటాలు రెడీగాయున్నవి.

**జమీన్‌రైతు**

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 40 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 30

నెల్లూరు
శ్రీ లీలామహల్‌లో
26-7-68 తేది
శుక్రవారం నుండి
**RETURN of RINGO**
సినిమాస్కోప్ కలర్ పిక్చరు

# కార్యవర్గ నిర్మాణం—

## ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులందరూ కార్యనిర్వాహక సభ్యులేనని ముఖ్య మంత్రి ప్రకటించి వేసివుంటే సరిపోయేది!

(మా హైదరాబాదు విలేఖరి)

మనరాష్ట్రం ప్రతిపక్షయంలోను చరిత్రను సృష్టిస్తోంది. అందుకు తాజా తార్కాణం ముఖ్యమంత్రి ప్రకటించిన ప్రదేశ్ కాంగ్రెస్ నూతన కార్యవర్గం. ఇందులో 25 మందిసభ్యులు, మరి ఎనిమిది మంది ఆర్గనైజింగ్ కార్యదర్శులు (ముగ్గురు ప్రధాన కార్యదర్శులుకాక), మరో పాతిక మంది (దాదాపు) శాశ్వత ప్రత్యేకాహ్వానితులు.

ఇదంతా కాంగ్రెస్‌సంస్థ పునర్‌వ్యవస్థీకరణకూ, పునరుజ్జీవనానికి! ఇందరు ఆసీనులైనవారు, ఉత్సాహవంతులు పూనుకున్న తరువాత ఎంత చచ్చుసంస్థయైనా లేచి ఉరకలు వేయకతప్పదు. అసలే ఎన్నికల్లో దావుదెబ్బతినివున్న ప్రతిపక్షాలకు ఆంధ్రప్రదేశ్‌లో యిక పచ్చి నీళ్ళుకూడా పుట్టవు.

గిట్టనివారు నానారకాలుగా చెబుతారుకొండి ఉదాహరణకు కాంగ్రెస్‌సంస్థ పునరుజ్జీవనం దేవుడెరుగు, అసలు తన వర్గంలోనే వివిధ నాయకులను, ముఠాలను సంతృప్తిపరచడం ప్రధాన కర్తవ్యంగా మారింది కనుక ముఖ్యమంత్రి ఇంత విస్తృతమైన కార్యవర్గాన్ని, నిర్వాహక దళాన్ని సృష్టించారని కొందరంటున్నారు. తీరా వీరందరినీ ముఖ్యంగా ఎనిమిదిగురు ఆర్గనైజింగ్ కార్యదర్శులను వేసినతర్వాత వీరికి వేర్వేరు విధులను అప్పగించడం కూడా ఒక సమస్యయై కూర్చున్నది. పాపం కొండయ్యగారిని చూడండి. ఆయ



ఎదురులేని నాయకత్వం!

నకు ప్రధాన కార్యదర్శి పదవి పొంది కాంగ్రెస్ సంస్థను నూతనపంథాలో తీర్చిదిద్దాలనేవాంఛ ప్రగాఢంగావుంది, క్రితం సంవత్సరం కావలి నియోజకవర్గం ఫలితం వెలువడిన నాటినుండి కాచుకొని కూర్చున్నారు. చివరికి ఎట్టకేలకు ఇంతకాలానికి ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాధ్యత లభ్యమైంది. ఇక కాంగ్రెస్ కార్యకర్తలను రాజకీయ పరిజ్ఞాతలుగా సృష్టించ పూనుకుంటారు. "ఎక్కడికక్కడే"నని సరిపెట్టుకొనడం కాంగ్రెస్ వాదులకు అలవాటే కనుక కొండయ్యగారుకూడా ఉపశమనం పొందుతారు.

చేగిరెడ్డి బాలిరెడ్డిగారు తిమ్మారెడ్డిగారికి కుడిభుజంగా వుండి (ఈ మధ్య కొంత దూరమయారని వినికిడి) కిసాన్ ఉద్ధరణకు కంకణం కట్టుకుంటే, "కిసాన్ విభాగ్" బాధ్యతను వి. యల్. సుందరరావుగారికి అప్పగించారు. కనీసం సుందరరావుగారికి యాత్రాస్పెషల్సు నిర్వహించవలసిన అవసరం పోయింది. కాని బాలిరెడ్డిగారికి నిర్వ్యాపారత లభ్యమైంది. కాకానిగారసలు ఆయనకే బాధ్యత ఇవ్వలేకపోయారు. జయపాలరెడ్డిగారి నాయకత్వంక్రింద విద్యార్థులు, యువకులు మావో రెడ్‌గార్డ్సువలె, రాష్ట్రమంతటా నూత్నవిలువల సంస్థాపనకు కంకణధారులవుతారనడంలో ఎలాంటి సందేహంలేదు.

మరోవింత—కార్యవర్గ సభ్యుల్లో, విధానపరిషత్తు అధ్యక్షుడుగా ఎన్నికైన పిడతల రంగారెడ్డిగారుకూడా వుండడం. సభాపతి సుబ్బారెడ్డిగారితోపాటు బ్రహ్మయ్యగారు కూడా నిరుడు కాంగ్రెస్‌పార్టీ సభ్యత్వానికి రాజీనామాచేశారు. అలాంటి విధానంలో రంగారెడ్డిగారికికాని, వారిని కార్యవర్గ సభ్యులుగా చేసిన ముఖ్యమంత్రిగారికి కాని నమ్మకమున్నట్టులేదు.

ఇదివరకే సూచించినట్టు ఇవన్నీ ఉపమర్మాలు. ఉభయం పలకరా పెళ్ళికొడుకా అంటే ఏమో అన్నట్టు వుంటుంది. మొత్తంమీద అన్నివర్గాలకు, ముఠాలకు, మంత్రులందరికి ఎవరినీ నిర్లక్ష్యం చేశారన్నపేరు లేకుండా, అందరికి ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గంలో స్థానం లభ్యమైంది. ఇది కాంగ్రెసులో సమైక్యతకుకూడా నాందీప్రస్తావన కావచ్చును. నిజానికి, ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులందరూ కార్యనిర్వాహకవర్గ సభ్యులేనని ముఖ్యమంత్రి ప్రకటించివుంటే సరిపోను. ఏమో ఆరోజుకూడా రావచ్చును.

ఏమైనా తాను మంత్రిపదవి వదులుకొనవలసిన దుర్గతి తప్పిందని శీలం సిద్దారెడ్డిగారు సంతోషిస్తున్నారు. అధ్యక్షపదవి కాకపోయినా ఉపాధ్యక్షపదవి

- అర్గనైజింగ్ కార్యదర్శిత్వంతో కొండయ్యగారికి ఉపశమనం
- ఉపాధ్యక్ష పదవైనా దొరకినందుకు చొక్కారావుగారికి సంతృప్తి
- సుందరరావుగారికి యాత్రాస్పెషల్ అవసరం పోయింది
- బాలిరెడ్డికి నిర్వ్యాపారత లభ్యమైంది
- సిద్దారెడ్డిగారికి మంత్రిపదవి వదలుకోవలసిన దుర్గతి తప్పింది
- ప్రత్యేకాహ్వానిత్వానికి సంజీవయ్యగారు సంతసించవచ్చు
- పిడతలవారు కార్యవర్గంలోవుండడం మనకు వింతగా తొచవచ్చు!

లభ్యమైందని చొక్కారావుగారికి సంతృప్తి అందరూవదిలివేసినా బ్రహ్మానందరెడ్డిగారు తనకు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితుడుగా నిల్పుయుందారని దామోదరం సంజీవయ్యగారు సంతసించవచ్చును.

ఈ కార్యవర్గ సభ్యులతో పాటే, నూత్న మంత్రుల పేర్లుకూడా బ్రహ్మానంద రెడ్డిగారు ప్రకటిస్తారనుకున్నారు. కాని అది జరగలేదు. ఇందుకు కారణం ఒక్కొక్కవర్గంవారు ఒక్కొక్క విధంగా చెబుతున్నారు. ఏదైనా, ఒకటి నిజమని తెలుస్తున్నది. ఇప్పట్లో మంత్రివర్గాన్ని విస్తరించడానికి కాని, అందులో అసంతృప్తివర్గానికి ప్రాతినిధ్యం ఇవ్వడానికి కాని తిమ్మారెడ్డిగారు తమ వ్యతిరేకతను గట్టిగా తెలియజేశారట. తిమ్మారెడ్డిగారు చెప్పిన కారణాలేలాంటివి ఐనా, విస్తరణ మూలంగా కొత్త సమస్యలు చిక్కులు ఉత్పన్నమయేట్లయితే విస్తరణ చేయడమెందుకు అని ముఖ్యమంత్రి మరొకమారు తమ నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నారట.

ఐతే అసంతృప్తివర్గంవారిని పూర్తిగా నిర్లక్ష్యించడం బ్రహ్మానందరెడ్డిగారి అభిమతంకాదు. కొత్తగా ఏర్పాటుచేయబోయే ట్రెయినేజీబోర్డుకు ఛేర్మన్‌గా మూర్తిరాజుగారిని నియమిస్తారని తెలుస్తున్నది.

**మళ్ళీ పూర్ణకాంటీన్**

**1-8-68 గురువారం నుండి**

- ★ కొత్తకొత్త రుచులు కల్పించగల సరికొత్త పనివారలు.
- ★ మళ్ళీ మళ్ళీ త్రాగాలనిపించే నూతన రుచిగల కాఫీ.
- ★ ఇంకా అన్ని అత్యంత అభిరుచిగల పదార్థాలు.
- ★ వింతను చేకూర్చే మార్పు — మళ్ళీవచ్చి చూడండి,

**పూర్ణా కాంటీన్**

ట్రంకురోడ్డు—నెల్లూరు

**వధూ - వరులు**

ఒకరినిచూచి ఒకరు సమ్మోహితులు కావాలంటే

★

**నవీన్ వస్త్రాలయ**

ట్రంకురోడ్డు (Tel: 838) నెల్లూరు.




# నెల్లూరు ఆర్. డి. ఓ. కఠిన చర్యలు- గ్రామోద్యోగులలో అలజడి

నెల్లూరు కరణాలను డిస్మిస్ చేసిన ఆర్. డి. ఓ. శ్రీ అశోక్‌కుమార్ గారి ధైర్య సాహసాలనుగూర్చి ఒక పాఠకుడు వ్రాసిన సందర్భంలో, మేము వెలిబుచ్చాము: తన క్రింది వుద్యోగులకు అపకారం చేయడమే ఆర్. డి. ఓ. గారి సమర్థతకు తార్కాణం కాదని, గ్రామోద్యోగులలో తీవ్రఅలజడిగా వుందని మేము వ్యాఖ్యానించిన విషయం పాఠకులకు గుర్తుంటుంది. ఇప్పుడు రాపూరు తాలూకా గ్రామోద్యోగుల సమావేశంలో జరిగిన వుపన్యాసాలు, చేయబడిన తీర్మానాలు చూచినప్పుడు ఆర్.డి.ఓ. గారు గ్రామాధికార్లను సహాకార నిరాకరణోద్యమం వైపుకు తరుముతున్నారా అని పిస్తుంది. నెల్లూరు రివిన్యూ డివిజన్‌లోని గ్రామోద్యోగులలో ఎంతటి అసంతృప్తి, ఆందోళన, అలజడి పేరుకొనివుందో; ప్రేలుటకు ఏ విధంగా సిద్ధంగావుందో రాపూరు గ్రామోద్యోగుల తీర్మానమే నిదర్శనం.

రాపూరు గ్రామాధికార్ల సమావేశం 21 తేది పొదలకూరులో శ్రీ గోను రాఘవరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది.

—కొరవ 11 వ పేజీలో

### ఒకనాడు దారి డొంక లేని గ్రామం- ఈనాడు సకల సౌకర్యాలు సంతరించుకున్న గ్రామీణ పట్టణం

# ఆదర్శమైన చిట్టమూరు- అభ్యుదయ అధ్యక్షుడు

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి
బి. ఏ., బి. ఎల్.
(కోటసమితి అధ్యక్షుడు)

"చిట్టమూరు" పేరు వినినవారు మన జిల్లాలో అరుదుగా వుంటారు. చిట్టమూరు అనగానే శ్రీ గణపర్తి మార్కండేయ నాయుడుగారు జ్ఞప్తికి వస్తారు. శ్రీ మార్కండేయనాయుడుగారు చిట్టమూరును ఆదర్శ పంచాయతీగా రూపొందించారు. నిస్వార్థ సేవతో, అకుంఠితదీక్షతో శ్రీ నాయుడుగారు గ్రామస్థులకు అనేక సదుపాయములు కలుగజేశారు. శ్రీ నాయుడుగారికి అన్నదమ్ములు నలుగురు వున్నారు. కానీ శ్రీ నాయుడు తన కుటుంబం డబ్బు ఎంత ఖర్చుచేసినాకూడా సోదరులు అక్షేపించరు. శ్రీనాయుడు తమ కుటుంబ నిధులను అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చలవిడిగా ఖర్చుచేశారు. ఎంతడబ్బు ఖర్చు అయినా వెనుకాడక తనకు మంచిపేరు వస్తే చాలని సంతృప్తిపడతారు. ఒక్కొక్క అభివృద్ధి కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేయించి ఆనందపడతారు శ్రీ నాయుడు. ఒకనాడు చిట్టమూరుకు వెళ్లటకు దారి కూడాలేదు. విద్యా వైద్య సదుపాయములు అసలే లేవు. కానీ శ్రీ మార్కండేయ నాయుడు సర్‌పంచ్ అయిన తర్వాత చిట్టమూరు రూపురేఖలే మారిపోయినవి. ఇప్పుడు చిట్టమూరుకు వెళితే ఒక పట్టణ వాతావరణము కనపడుచున్నది. నెల్లూరు జిల్లాలో ఆదర్శపంచాయతీగా నిర్ణయించబడి ఐదువేల రూపాయల ప్రభుత్వ బహుమానముకూడా చిట్టమూరు పంచాయతీ పొందినది.

—కొరవ 8 వ పేజీలో








హైదరాబాదుకు ఆరుమైళ్ళలోవున్న రాజేంద్రనగర్ రైతాంగానికి పవిత్ర క్షేత్రం. కొత్తకొత్తవరి తదితర రకాల తయారీకి అవిశ్రాంతంగా పరిశోధనాకృషి జరుగుతున్న క్షేత్రం. ఆ పరిశోధనాక్షేత్రంలోని ఒకభాగమే పై చిత్రం.

### సోమశిల అవసరాన్ని చాటుతున్న పరిస్థితి

# నెల్లూరు, కోవూరు డెల్టాలో నార్లు ఎండిపోతున్నాయి!!

## 18 ఏళ్లలో 8 సార్లు పెన్న ప్రవాహం ఆశాభంగం కల్గించింది!

మా కర్షక విలేఖరి

ఆగష్టు-ఆశ్లేషకార్తె వస్తున్నా ఈనాటి వరకు చినుకులేదు; ఏరుముందా ఏరాకి ముందా అనే సామెతలో ఎప్పుడూ ముందు వచ్చే పెన్న ప్రవాహంకూడాలేదు. కలిగిరి, సర్వేపల్లి రిజర్వాయర్లు ఎండిపోయాయి. బావులలో, ఆఖరుకు ఫిల్టర్ పాయింట్లలో కూడా నీరు తగ్గిపోయింది. మొలగొలుకు నారు పోసుకునే అదను దాటిపోతున్నది. నీటి ఆధారం కలవారు కొందరు నార్లు పోశారు; అవి ముదిరిపోవడం జరుగుతున్నది. కాల్వనీళ్ళ ఆధారంగా పోసినవి ఎండిపోతున్నవి. ఇక ఇంతవరకు పోయని వారు, ఏమీ చేయుటకుతోచని స్థితిలో ఆకాశంవైపు చూస్తున్నారు. ఏమైతేనేమి, ఈ సంవత్సరం మొలగొలుకుసాగు అస్తవ్యస్తమైపోవడంమాత్రం ఖాయమనేది తేలిపోయింది.

మొలగొలుకు నార్ల విషయం ఇట్లావుంటే, ఎడగారు పైర్లు పెట్టినవారివెతలు చెప్పతరంకాదు. కాల్వనీరు ఆధారంగా సాగుచేసిన చేనర్లు, గినర్లు వాడి అంటున్నవి. పాయింట్లక్రింద, బావులక్రింద పెట్టినవి తీవ్రప్రమాదంగావున్నవి – వుండవలసినంత కళగా, ఆరోగ్యంగాలేవు. ఐ. ఆర్ 8 పైరుకూడా విస్తారంగా పెట్టివుంది. కాని వర్షంలేని కారణంగా వుండవలసినంతగా బాగులేవు. ఇంకోపదిహేను రోజులపాటు ఈ విధంగానేవుంటే ఫలితం చాల తగ్గిపోతుందనుటలో సందేహంలేదు. సాగుఖర్చులో పూర్వంవలె కాదు; రసాయనిక ఎరువులు, మందులు వగైరాలతో విపరీతంగా పెరిగిపోయింది. ఒక యువ అభ్యుదయ కర్షకుడు ప్రయోగాత్మకంగా ఆరెకరాలు ఐ. ఆర్. 8 వేశాడు. దుక్కిలో ఎకరాకు నాలుగు బస్తాల వేపపిండి, రెండుబస్తాల వేరుశనగపిండి, రెండు బస్తాల డై అమ్మోనియంఫాస్ఫేటు, ఒక పొటాష్ దంచిపారేశాడు. నాటినతర్వాత రెండుసార్లు మళ్ళీ ఎరువులు వేశాడు. ఇంతగాకాకపోయినా, ఈ విధంగా ఎడగారు సాగుచేసిన ప్రతి రైతు ఖర్చు పెట్టాడు. అటువంటప్పుడు ఆశించిన ఫలితం రాకుంటే నష్టపడిపోవలసిందేగదా! ఇప్పటి పరిస్థితి ఈ విధంగా నిరాశాజనకంగావుంది.

ఈ సంవత్సరమేకాదు; నెల్లూరు, కోవూరు డెల్టాస్థితి ప్రతిసంవత్సరమూ ఈ విధంగానే వుంటున్నది. వర్షాలది నమ్మకంలేదు; పెన్నకు ఎప్పుడు నీరు వచ్చేది అంతకంటే నమ్మకంలేదు. ఈ నమ్మకంలేనిస్థితిలో ప్రతిసంవత్సరమూ వ్యవసాయకృషికి గడంగవలసి వస్తున్నది. డెల్టాలం పేరేగాని, నాన్‌డెల్టా పరిస్థితులు, వాతావరణం సాక్షాత్కరిస్తున్నవి. గత 18 సంవత్సరాలుగా కలిగిరి రిజర్వాయరు లెక్కచూస్తే; గతంలో 7 సార్లు, ఈ సంవత్సరము- రిజర్వాయరులో నీళ్ళు పూర్తిగా

—కొరవ 11 వ పేజీలో


## టెండరు నోటీసు

★★★★★★

నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా, కొడవలూరు గ్రామ పంచాయితీ యేరియాలో యీ క్రింద సమోదుపరచిన పనులు చేయుటకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని - వారి అనుమతి పొందినవారిచేగాని సీల్డు టెండర్లు 12-8-68 తేదిన సాయంకాలము 4 గంటల వరకు తీసుకొనబడును. టెండరుదార్ల సమక్షములో వెంటనే టెండర్లు తెరవబడును. డిపాజిట్టు లేని టెండర్లు అంగీకరించబడవు. మిగతా వివరములు ఆఫీసు పనివేళలో తెలుసుకొనవచ్చును. 5% డిపాజిట్టు కట్టవలెను.

| వ.నె. | పనిపేరు | ఎస్టిమేటు | డిపాజిట్టు |
|---|---|---|---|
| 1. | Construction of Pucca Surface Drain in V. M. Street | Rs 3,800/- | 190/- |
| 2. | Construction of and inprovement of Compound wall at Mahammadan Burial ground at Kodavalur | Rs. 4,400/- | 220/- |
| 3. | Construction of Drain for the well at Yanadi Sangam | Rs. 700/- | 35/- |

-తురుమెళ్ళ సీతారామయ్య - ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

